గోవింద శతకము

శ్రీమహాగణాధిపతయేనమః

శ్రీహయగ్రీవాయనమః

గోవిందశతకము



ఇది

కాకినాడ వాస్తవ్యుడు

నందూరి వెంకటజోగేశ్వరునిచే

రచియింపబడినది.

ప్రభవ సంవత్సరం

1928

శ్రీమారుతీ ముద్రా నిలయము,

అమలాపురము.

శ్రీమహాగణాధిపతయేనమః

శ్రీహయగ్రీవాయనమః

గోవిందశతకము

శ్రీరుక్మిణీమనస్సర
సీరుహాసరసీరుహాప్త ♦ శ్రితసంరక్షా
వారిజపత్రాక్షా బృం
దారణ్యవిహారకృష్ణ ♦ హరి గోవిందా ౧

మన్మథజనకామునిజన
హృన్మందిరవాస జగద ♦ ధీశముకుందా
మన్మథరిపుముఖ్యామర
సన్మాన్యచరిత్ర విజయ ♦ సఖ గోవిందా ౨

మహిసాగి మ్రొక్కెదము నీ
మహనీయ పదాబ్జములకు ♦ మాభీకర దు
స్సహ భవపీడల మానిచి
యిహపరముల నొసగిబ్రోవ ♦ వే గోవిందా ౩

హాటక గర్భనిశాకర
జూటులు పూర్ణముగనిన్ను ♦ స్తుతియింపంగా
బాటుపడియు నీమాయం
దాటిరె మేమునుస్తుతించెదము గోవిందా ౪

రాజీవభవుఁడు భవుఁడును
బ్రాజదువులు నిన్నెఱింగి ♦ ప్రస్తుతి సేయం
గా జాలవనిన మేమే
యోజన్నిను సన్నుతింతు ♦ మో గోవిందా ౫

జనకుఁడు తనయునిపలుకులు
వినఁగా మది నుత్సహించు ♦ విధమున నిన్నుం
వినుతింపఁబూను భక్తుని
విన యోక్తులఁ గోరుదువట ♦ విన గోవిందా ౬

రాజీవయోని నందత
నూజుఁడవని వెరిగ్రామై ని ♦ ను స్వాంచింపం
గాఁజూచితుదకునీ మా
యాజితుఁడై భంగపడఁడె ♦ హరి గోవిందా ౭

జలనిధి సేతువుగట్టెడు
నెడనుడుతయొకండునోడలి ♦ యిసుమా జలధిం
బడరాల్చి భక్తి నెఱపుచు
బడయదె త్వదనుగ్రహంబ ♦ భవ గోవిందా ౮

శ్రీయును బహుసంపదలును
నాయువు పురుషార్థములును ♦ యశమును జెందుం
నాయమును భూతదయయును
నీయెడ భక్తియుగలాత ♦ నిం గోవిందా ౯

పోషితజలజ భవాండుని
శోషిత దోషాచరేంద్రు ♦ సురసంతోషుఁ
శేషశయాను నినుగృపా
భూషణుగొల్చెదము మోద ♦ మున గోవిందా ౧౦
కనులాంత పత్రిహాలకులి
శమనోఽ్జ్ఞపతాక మీన ♦ సదమలశుభ చి
హ్నములఁ జెలువొందునీ పా
దములనుమదినిల్పి మొక్క ♦ దము గోవిందా ౧౧
లచ్చియుశ్రీవత్సంబను
మచ్చయుకౌస్తుభమణివన ♦ మాలలునిరతం
బచ్చుపడ మెరయునీయుర
మచ్చెలువము దలపహర్ష ♦ ముగు గోవిందా ౧౨
గోపాలబాలమానవు
పాపాలఁదలంచిమదిని ♦ భయముంగకురఁ
నీపాలబడితిమిమమ్ముఁ
జేపట్టంగదె మహాత్మ ♦ శ్రీ గోవిందా ౧౩
వింతయె మోక్షమునీకై
కాంతికభక్తులకును మును ♦ ఖట్వాంగధరా
కాంతుఁడొక ముహూర్తమునిను
జింతించి తరించెఁగాదె ♦ శ్రీ గోవిందా ౧౪

దనుజాంగనపూతన తన
స్తనముల విషమలది నిన్ను ♦ ద్రావింపంగా.
మునికోటి పొందగాజా
లని పదమొసగితివి యబ్బు ♦ రము గోవిందా ౧౫
రాజీవనాభ శుభపద
రాజీవ విరాజితాంమ ♦ రసకేలిహరీ
భాగ్రజధారాపూతస
రోజభవాండాజగద్గు ♦ రూ గోవిందా ౧౬
యమనియమాదులనిన్నన
యముహృదయంబునను నిల్పి ♦ ధ్యానింపగన
ఋషులము మమ్మెట్లియుషా
యమునర్ బోర్చెదో దయాము ♦ యా గో॥ ౧౭
ప్రభువులకును సకలాశా
విభులకునున భోజలాదిగ్ ♦ వివరానిలభూ
ప్రభవులకు నెల్లనీ పా
దభజనమే పరమగతిగ ♦ దా గోవిందా ౧౮
భుజగశయానునినిన్మక్
భజియింతుము భూరిభుజగ ♦ వరభుగ్యానక్
భుజగాభరణాప్త జతు
ర్భుజునిర్జితవైరి భూమి ♦ భుజు గోవిందా ౧౯

వీరాగ్రేసరువిజయుని
సారథివై సమరజయము ♦ సమకూర్చియశ
స్ఫారునిగ జేసి నెగడితి
వౌరానిజభక్తలోలు ♦ డన గోవిందా ౨౦

సకలప్రపంచముల వా
రక సృజియింపఁగ బెంప ♦ లయమొందింపఁగ
సుకరముగ జేయగలసి
శోకభరమేమమ్ము బ్రోచు ♦ టో గో॥ ౨౧

కరుణావరుణాలయునిను
ఖరకిరణ నిశాకరాక్షు ♦ కరిసంరక్షుఁగ
నగవనమాలాంచితసురు
చిరవక్షుభజింతు మెప్పుడు ♦ శ్రీ గోవిందా ౨౨

లలితంబులు శ్రితరక్షా
కలితము లద్భుతమనోజ్ఞ ♦ గాథామృతస
మ్మిళితముల పగతదురితం
బులునీ యవతారచరిత ♦ ములు గోవిందా ౨౩

భువనేశ్వరత్వమొల్లరు
భవభోగపరాయణత్వ ♦ భయశంకితులై
భవదంఘ్రిస్మరణసుధఁగ
జవిగొనుసజ్జనులహర్ని ♦ శము గోవిందా ౨౪

వసుదేవ దేవకులకుర్‌
వసుమతిజన్మించిగంసు ♦ వంచించిభళీ
కసిదీరగ సిమసంగితి
వసుయల వ్రేపల్లెయందు ♦ హరి గోవిందా ౨౫
నారాయణయనిసుతునిర్‌
జీరినమాతాప్రినము క్తి ♦ జెందెనట దురా
చారుడ జామిళుండను
పారుండది యద్భుతంబ ♦ భవ గోవిందా ౨౬
వలవనిచింతల వేలా
వలయుపదార్థములనిచ్చి ♦ పరిపాలింపం
గలనీవుమాకుగలుగగ
బలభద్రానుజయను పప్రి ♦ వర గో॥ ౨౭
నారద శారద శారద
నారద పారద పటీర ♦ నాగాభ్రధుసీ
హారామ రేభ హరనీ
హారాభయశోవిహార ♦ హరిగోవిందా ౨౮
నందయశోదల మ్రోలను
నందెలుగజ్జలును మ్రోయ ♦ నాడుచు బరమా
నందాబ్ధి దేల్చుజగదా
నందకరుంమదిదలంతు మ ♦ నసు గోవిందా ౨౯

దుష్టుల జంపి శ్రుతివి ని
ర్దిష్టములగు ధర్మముల బ్రి ♦ తిష్టించిదయా
సృష్టినిజగములబ్రోచుచు
శిష్టుల రక్షింతు వెపుడు ♦ శ్రీ గోవిందా ౩౦
గోపాలబాలపాలిత
గోపాలయశోవిశాల ♦ కుజనవిఘాలా
గోపీజనలోలా ధా
త్రీపాలనశీల శ్రీహ ♦ రీ గోవిందా ౩౧
పిందోసగి విదురుండును నీ
పాదమునగోపికలును భయ ♦ మునగంసుండుక్
బందుగులై పాండవులును
బొందరె కైవల్యపదము ♦ మును గో॥ ౩౨
మురమున నెదిరించినన్నుస్
గరచియుమ్రింగియును దన్ని ♦ కాయిలరచియును
దరియించిరికాళియబక
ఖర చైద్యులుచోద్యముగును ♦ గదె గోవిందా ౩౩
బ్రహ్మమొదలణువు తుదగల
బ్రహ్మాండముతెల్లసమతేఁ ♦ బాలించుపర
బ్రహ్మవునీమహిమతెలియుగ
జిహ్మగభూషణుకువశమె ♦ శ్రీ గోవిందా ౩౪

సారెకు హరిహరియని మన
సారనిన్ను సంస్మరించు ♦ సంస్కృతిమలని
స్తారులుగాకన్యులునిను
జేరంగసమర్థులెట్లు ♦ శ్రీ గోవిందా ౩౪

దండధరుపురము జేరర
ఖండానందస్వరూప ♦ కమలాక్ష హరీ
యండజవాహా దానవ
ఖండనయనినినునుతింపఁ ♦ గా గోవిందా ౩౫

బుద్ధివిహీనులునినుభవ
బద్ధుడవనివిషయభోగ ♦ పరుడవనియసం
బద్ధప్రిలాపులైశ్రుతి
సిద్ధునినిను దెలియలేరు ♦ శ్రీ గోవిందా ౩౬

నళినదళమునుజలంబును
నిలగుమ్మరపురుగుమంటి ♦ నెటులటుభవదు
ర్మలినము నంటక మెలగం
గలనరుఁడె ముముక్షువగును ♦ గద గో॥ ౩౭

ధనకనకవస్తువాహన
వనితాలయపుత్రపౌత్ర ♦ బలసంపదలం
దనరుట గతభవముననిను
ఘనపూజలదనుపుఫలము ♦ గద గో॥ ౩౮

నగుసేతపండితుండై
పరగినసంసృతినివిడువ ♦ వటతియగునెసి
ఖింతపురస్సరసేవా
పరతినునది వానివిడువ ♦ వలె గోవిందా ౪౧

కలుములొసగునీసతివర
ములనొసగునసుతుడు మలిన ♦ మోచనిసుత భ
క్తులకీవు మోక్షమొసగెదు
కలరే నీవంటిఘనులు ♦ గన గోవిందా ౪౧

ననసీరజదళనేత్రా
యవనీకమలాకళత్ర ♦ యాహవక్షైత్రా
ననమోహనగాత్రా యా
దవ వనచైత్రా జయప్ర ♦ దా గోవిందా ౪౨

కమలాముఖాబ్జమిత్రా
ప్రమథాధిప పరమమిత్ర ♦ భవ్యచరిత్రా
సుమనస్సంస్తుతిపాత్రా
యమితాఘలతాలవిత్ర ♦ హరి గో॥ ౪౩

మత్స్యావతారము

వనజాతభవప్రళయం
బున నౌకారూఢు జేసి ♦ బ్రోవ వెవనధిక్ష
మునిసహితుని వైవస్వత
మనువుం బ్రమ్మనుమీను మేన ♦ మర గో॥ ౪౪

కూర్మావతారము

స్తుతియింతుస్ వనధిమధిం
చుతఱిస్ జలధిమునుఁగుగిరి ♦ సురుచిరకమఠా
కృతినుద్ధరించి సురలక
మ్మృతముత్పాదించు నినుహ ♦ రీ గో॥ ౭౫

వారాహావతారము

వారాహమూ ర్తిగైకొని
ధారుణిఁబ్రళయమునవార్ధిఁ ♦ దంష్ట్రాగ్రమునస్
ధీరతదాలిచిజగదు
ద్ధారకుఁడనమెరసితౌర ♦ తగ గోవిందా ౭౬

నారసింహావతారము

హరిభక్తివిడువుమని సుతు
ఖరదండనలస్ విధించు ♦ కనకకశిపునీ
ఖరనఖములజీల్చితివౌ
నరకేసరివైజనార్ధ ♦ నా గోవిందా ౭౭

వామనావతారము

నయమార్గవర్తిబలిహరి
హయునోడించియతనిసిరి ♦ హరియింపగ వి
స్మయపువటుఁడవైమరల వి
నయమున గొనియీవె యింద్రు ♦ నకు గో॥

పరశురామావతారము

పుడమిగలదుష్టభూపుల
బాడవడగించితివిభార్గ ♦ వుడవైదానం
బిడితివికస్యపునకు నీ
పుడమిసమస్తంబుమోద ♦ మున గో॥ ౮౯

శ్రీరామావతారము

త్రిస్తయగుధరణీగావుము
న్వస్తియొసగుము సురలకని ♦ వాక్పతినిన్నా
బ్రిస్తుతిసేయఁగఁగాదెత
థాస్తనిపుట్టితివి రాము ♦ డన గోవిందా ౯౦
పౌలస్త్యముఖమహాసుర
కాలాలీలాగృహీత ♦ ఘనసంస్మృతిజం
బాలాదశరథుముద్దుల
బాలామముబ్రోవబూన ♦ వా గో॥ ౯౧
త్రాతవు భువనంబులకును
నేతవుదిక్పాలకులకు ♦ విన్నేతవునీ
చేతసమర్థింపబడని
చేతదిశ్వముననున్న ♦ దే గోవిందా ౯౨

దినకరనిభువిశ్వామి
త్రునితో బిత్రాజ్ఞనేగి ♦ తోడ్రవనుదచ్ఛా
సనమును డాటక దాటకఁ
దునుమ వెనీవౌక్క తూపు ♦ తో గో॥ ౫౩

మహాభక్తియుక్తిలక్ష్మణ
సహితుడవై మౌనియజ్ఞ ♦ సంరక్షణముకా
విహితమనిచేసితదిలో
కహితాధర్మంబుచితమగును ♦ గజె గో॥ ౫౪

హరభుక్ప్రరమునవొక్కట
హతునిగజేసితిసుబాహు ♦ ననిలాస్త్రమునకా
శతయోజనావధిజలధి
పతితునిమారీచు జేయ ♦ వా గోవిందా ౫౫

సంతసమగునీవౌకశిల
నింతిగజేయుటవిసంగ ♦ నిదివింత యెఱయొ
క్కింతమదిఁదలఁచి విశ్వా
బంతయు సృజియించునీకు ♦ హరి గో॥ ౫౬

పశుపతివిల్లెక్కిడియా
శశిముఖిభూజాతసీత ♦ సమధికహర్షా
తిశయమునఁబెండ్లియాడిన
కుశలీ నినుబొగడవశమ ♦ గునె గో॥ ౫౭

దశరథుడుకౌశికవసి
షశతానందాదిమునులు ♦ జనకుడునానం
దశరథిమునిగిరినిను న
ధఃశరీరాంకతలుఁగాంచి ♦ తన గో॥ ౫౮

లయకాలరుద్రుడోయన
భయదాకృతినిన్నెదుర్చు ♦ భార్గవునమితా
టయదోర్బలహృతతేజో
మయసత్వనిజేసితౌర ♦ మహి గో॥ ౫౯

నందనుల నల్వురనుమిము
సుందరరమణీసహితుల ♦ జూచుచయోధ్యా
సుందరులతోడదశరథుఁ
డందినభాగ్యంబె భాగ్య! ♦ మన గో॥ ౬౦

దురితములడాయమీవిల
ధరణీనందననవోఢఁ ♦ దవిలిసుఖానం
దరసోల్లాసివగుటమది
స్మరియించుచు జానకీర ♦ మణ గో॥ ౬౧

గారవమున మదినిడినిను
శ్రీరామారామరామ ♦ సీతారామా
శ్రీరామరామయని నో
రారఁస్మరియింతుమెపుడు ♦ హరి గో॥ ౬౨

తరియింతుము భవవారధి
హరియింతుము పాతకముల ♦ నఖిలశుభ గల్
వరియింతుము సంతసమున
జరియింతుము నిమ్మదయున ♦ జా గోవిందా ౬౩

ఈశా శాసితసకలది
గీశా మునిహృన్నివేశ ♦ శ్రీశా కరుణా
వేశా ఖండితసంసృతి
పాశ హృషీకేశ కేశ ♦ వా గోవిందా ౬౪

నుతమన్యుకీలియము నై
ఋతివరుణానిలకుబేర ♦ వృషవాహానస
న్నుతశౌర్యధైర్యబలని
ర్జితనిర్జరనైరి బృంద ♦ శ్రీ గోవిందా ౬౫

తరణికులభవవరేణ్యా
శరణాగతవరశరణ్యా ♦ శాశ్వతపుణ్యా
సురమాన్యప్రథమగణ్యా
పరగుణసౌజన్యభక్త ♦ పర గోవిందా ౬౬

కలవవతారంబులునీ
విలదాల్చినయట్టివెన్ని ♦ యేనవిపోలం
గలవేనినువిజ్ఞానా ౬౭
మలవిగ్రహుజానకీర ♦ మఢ

నూరిసంహారసాకారా

మారజనకహృదయచోర ♦ మాయాదూరా

గాఢపాపధ్వాంత

భానునిభాగారిఘృష ♦ వర గోవిందా ౬౮

నీకనుంగొనగోరి మునవయము

వనమునకేగి జనకునాజ్ఞ ♦ భార్యనుమత్రిత

వన్యనిగోపివనిగివవ్యాసి

మునిసోష్ఠ్ర ధిముద్రియాచంద ♦ మును గో॥ ౬౯

సాటిసేంద్రి గాఢని

శాపుజ్ఞిషాలాః బాధ ♦ సంహారణాలసత్

కీటకానేకగణముఖప

నాగాసురతూలపావ ♦ కా గోవిందా ౭౦

వనస్థ ఎముకె మొసగితి

కన్ననసోకహానజాతి ♦ కాంతిభాగికే

నిన్ను సుధరించువారల

కొన్నంగని జేసుజాతి ♦ నిల గోవిందా ౭౧

హనుమకహనన్ని ధిచసుకు

హృత్మగ్నాదేశట్టివాలి ♦ హింసించిను హా

గోటఁ దుందుభి కాయము
మీఁట వెదశ యోజనముల ♦ మేరంబడగా
నూటింబడఁ గొట్టవెయొక
వేటునసాలముల నేటి ♦ వెస గోవిందా 23

డాసా గ్రీసరుడునుగపి
కేసరియును వీరుడునగు ♦ కేసరిసుతుచే
భూసుత సేమము విని సే
నాసహితముల లంకఁ జైజ ♦ నవె గోవిందా 24

వననిధి సేతువుగట్టిన
పనిఘనకార్యం బెసీకు ♦ బ్రహ్మాండంబుల్
వనముల దేల్చుచుముంచుచు
ననయముగ్రీడించు ఘనున ♦ కది గో॥ 25

రిపుననుజుడనుదనుజుడన
నపరాధివిభీషణుండ ♦ నభయంబీవే
నృపవరయుని నిను వేడగ
గృపలంకారాజ్యమొసఁగ ♦ వే గోవిందా 26

స్థాణుఁ రామేశ సదభి
ధానంబిడి సేతుసన్ని ♦ ధానమునందుఁ
మానుగ నిల్పవె గొలిచిన
మానవులకు మోక్షమొసఁగ ♦ మహి గో॥ 27
3

నిజసేనాయుతుఁడై భా
నుజుడును లక్ష్మణవిభీష ♦ ణులు రాలంకా
విజయార్థముజను నిన్నుఁ
భజియింతుము వీరరాఘ ♦ వా గోవిందా ౨౮

కపివరులెల్ల రావణు
నిపురంబుఁ జుట్టుముట్టి ♦ నిశ్శేషముగా
రిపుసేనలఁగూల్పఁ గనీ
గృపవిపులయశంబుగాంచ ♦ కే గో॥ ౨౯

స్వయముగ నీవును ననుజుడు
లయకాలోదగ్రమూర్తు ♦ లరగుచు దిగ్జగ
త్ప్రియముగ గుంభశ్రుతిహరి
హయజన్మాఖ్యులను గూల్ప ♦ రా గో॥ ౩౦

పదునాలుగు వాసరముల
కదనమునఁ దుదిని లోక ♦ కంటకునహితుఁ
బది మోములరక్కసునిఁ
దుదిముట్టించితివి లీల ♦ తో గోవిందా ౩౧

రిపుఁజంపి విభీషణు బ
ట్టపురాజుగ జేసియంత ♦ టన్నిదగు ప
ట్టపుదేవింగైకొని ధర
విపులంబగు కీర్తినింప ♦ వే గోవిందా ౩౨

పాలించితి పితాజ్ఞను
దేలించితిమానిసంత ♦ తిని మోదాబ్ధిఁ
లీలనుదశకంధరును
న్మ్రాలించితిసకులమిత్రి ♦ ముగ గో॥ ౮౩

లలనయులక్ష్మణుడును సే
నలతో రవిజుడువిభీష ♦ ణపవనపుత్రా
దులుగొలువబుష్పకమునఁ
వెలుగొందుచయోధ్యకరుగ ♦ వే గో॥ ౮౪

నరపతులు మునులువానర
వరులునునమజులును.గొలువ ♦ భార్యామణితో
వరపట్టాభిషవమునా
దరమునగొనునిన్నుగొల్చె ♦ దము గో॥ ౮౫

సుహింజాయుతుమంగళవి
గ్రిహునినుగనియాజ్ఞవడసి ♦ గహనచరాదుల్
బహుకష్టమునఁ దమతమ
గృహములకుంజనిరి శ్రీహ ♦ రీ గో॥ ౮౬

శ్రీ కృష్ణావతారం

హాటకగర్భునిప్రార్ధన
బాటించిధరిత్రిగృష్ణ ♦ బలభద్రాఖ్యల్
దేటపడబుట్టిదుష్టని
శాటులగీటడచితౌర ♦ హాటకో

బౌద్ధావతారము

సదసద్వివేకబలసం
పదలేమిజనులు నిరీశ ♦ వాదపరులుగా
నుదితజ్ఞానులు జేయం
గదయన్ బుద్ధుడవయితివి ♦ గద గో॥ ౮౮

కల్క్యావతారము

భావిసమయమునధరదు
ర్భావులచేనావరింప ♦ బడిచెడిబహుదుః
ఖావృతమైన కలికిమా
ద్యావిర్భావమునబ్రోతు ♦ వట గో॥ ౮౯

పంచాయుధస్తోత్రము

శంఖము

పరమాహ్లాదదమమరుల
కరిసేనాహృద్విభేది ♦ యగునేసీభా
సురపాంచజన్యరవమా
దరరాజముమమ్ముబ్రోచు ♦ ధర గో॥ ౯౦

చక్రము

తిమిరమునుమిహిరుడుంబలె
సమరమునందసురసైన్య ♦ సమితిని ద్రుంచిలో
నమయించునీసుదర్శన

౯౧

శా ం ర్ఙ్గ ము (విల్లు)

త్వదసితదేహవినీలాం
బుదమునసమరేంద్రచాప ♦ ముగభాసిలుచుఁ
బ్రిదరాంబువృష్టిచేదై
త్యదవాగ్నినడంచుశార్ఙ్గ ♦ మహా గో॥ ౬౨

కౌ మో ద కి (గద)

ముదమునగరమునదాల్తువు
గదకౌమోదకియనంగ ♦ గ్రావెడుగదము
ర్మద ఘోరరాక్షసచమూ
విదారణముజేయుగాది ♦ విరి గోవిందా. ౬౩

న ం ద క ము (ఖడ్గము)

నసుకుదువటనసురులకం
ధరములునందకమనంగ ♦ దనరెడునీభా
సురఖడ్గమునమహాసం
గరములసురకోట్లుబాగడ ♦ గా గో॥ ౬౪

కులశీలగౌరవాదుల
గలిమియనావశ్యకంబు ♦ గరుడధ్వజయో
జలజాక్షహరీయనినిను
తెలగిభజింపంగనేరి ♦ చిన గోవిందా॥

నందనునందునునర్వము
నందునుసమబుద్ధిమెలగు ♦ నాతడుముక్తిం
జెందునటహాహాభూతద
యందాటిన ధర్మమున్న ♦ దా గోవిందా॥ ౯౬

కమలనిభాస్యాకమలా
రమణీపరిహాసవాక్య ♦ రచనోల్లాసా
సుమశరకోటివిలాసా
ద్యుమణిసహస్రాభకాంతి ♦ యుత గో॥ ౯౭

పరమేశ్వరపురుషోత్తమ
నరసింహావాసుదేవ ♦ నారాయణశ్రీ
ధర కేశవదామోదర
వరదహృషీకేశమాధ ♦ వా గోవిందా॥ ౯౮

తరణీందులుగ్రహగణముల్
ధరణీజలవాయువహ్ని ♦ నభములు భమలుల్
దరులు వనంబులు మృగములు
గిరులునుమముబ్రోచునీదు ♦ కృప గో॥ ౯౯

కలకాలముఃబ్రోవ్రముమము
నిలవిషజంతువులవలన ♦ నేయలజడుల్
గలుగకనిర్భీతిమెలగ
…దరభుగ ♦ జా గోవిందా॥ ౧౦౦

స్వమరచి నిద్రిపోవం
గా మేల్కొనియుండగలలు ♦ గనుతటిమటియుక్
మామాసర్వావస్థల
నోముంగానీదేభార ♦ మో గోవిందా। ౧౦౧

వెలమకులాబ్ధింపుడు పో
కలగోవింద ప్రభునకు ♦ కడుశుభదముగా
నిలబ్రిభవాబ్దంబునవిద
వెలువడెగయణ్ గ్రహింప ♦ వే గో॥ ౧౦౨

లలితంబైనిభక్త్య
త్కలితంబగు శతకమిద్ది ♦ తగబఠియించు
గలమానవులకుగోరిక
లలవడుజోగేశపోషే ♦ కా గోవిందా। ౧౦౩

యువతులురుక్మిణిమొదలుగ
భవదష్టమహిషులుప్రీతి ♦ బరిచరియించక్
నవసుమపర్యంకంబున
బవళించినసీకగును శు ♦ భము గోవిందా। ౧౦౪

గానవిలోలాత్మునకున్
జ్ఞానానందమయునకును ♦ నారదవీణా
గానానందామృతరస
పానవివశచిత్తునకు శు ♦ భ [illegible] ౧౦౫

తరణీందునయనవిన మ
త్సురబృందకిరీటరత్న ♦ సుషమాభాస్వ
చ్చరణకుశేశయఖేచర
వరహయనీకగుసదా శు ♦ భము గో॥ ౧౦౬

జయచక్రగదాదిమహో
భయదాయుధచయనిరస్త ♦ వైరిప్రచయా
జయపాండవభాగ్యోదయ
జయసనయబిలేశ యోశ ♦ శయ గో॥ ౧౦౭

మంగళమురమాగాథా
లింగససౌఖ్యానుభవ హ ♦ రీకరుణాబ్ధి
మంగళమసదృశవైభవ
మంగళమఖిలావనక్ష ♦ మా గోవిందా ౧౦౮